క్లుప్తంగా

నేడు అనంతవరంలో వైద్యశిబిరం

యద్దనపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణకుమారి, వైద్యాధికారి సుభాషిణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అక్టోబర్ 3న యనమదల గ్రామంలో, 4న పెద్ద జాగర్లమూడి, 5న పోలూరు, 6,7 తేదీల్లో పూనూరు, 9న గన్నవరం, 10న తనుబొద్దివారి పాలెం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మానసిక ఆందోళనతో గుండెకు ప్రమాదం


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై

ఇంకొల్లు (చినగంజాం): ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్య పరిస్థితులను గమనించుకోవాలని, అనవసర ఆందోళనలు అవసరం లేదని ఎస్సై షేక్ నాయబ్ రసూల్ అన్నారు. శుక్రవారం వరల్డ్ హార్ట్‌డేని పురస్కరించుకొని ఇంకొల్లు మండల్ హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ, చీరాల కామాక్షి కేర్ హాస్పిటల్ సంయుక్త సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో 180 మందికి గుండె పరీక్షలు చేసి అవగాహనలు కల్పించారు. సొసైటీ అధ్యక్షుడు రావినూతల శ్రీనివాసరావు షేక్ బాషా, నాగేశ్వరరావు, బెల్లంకొండ నాగజ్యోతి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో తెలుగు తమ్ముళ్ల దురుసు ప్రవర్తన

అద్దంకి : పట్టణంలోని కొత్త దామావారిపాలెంలో ఏర్పాటు వినాయకుని విగ్రహ నిమజ్జనం సందర్భంగా తెలుగు తమ్ముళ్లు దురుసుగా ప్రవర్తించారు. ఊరేగింపుగా వినాయక విగ్రహాన్ని తీసుకెళుతున్న సమయంలో సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ సీఎం జగన్ మోహన్‌రెడ్డిని నిందిస్తూ పాట పెట్టారు. అభ్యంతరకర పాటను పెట్టి రెచ్చగొట్టే విధంగా విగ్రహ కమిటీ తెలుగు తమ్ముళ్లు వైఎస్సార్ సీపీ వర్గాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో విగ్రహంతో అర్ధరాత్రి దాటటంతో సీఐ రమేష్ అక్కడికి చేరుకున్నారు. పాటను ఆపి శాంతియుతంగా భక్తితో నిమజ్జనం చేసుకోవాలని సీఐ చెప్పారు. మీరెవరు చెప్పటానికి అంటూ పోలీసులపై దురుసుగా వ్యవహరించటం, రహదారిపై వాహన రాకపోకలకు అంతరాయం కలిగించారు. దీంతో పోలీసుల విధులను అడ్డుకోవటం, రెచ్చగొట్టడం వంటి వాటిపై 12 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అవయవదానం గొప్పది

చీరాల రూరల్: అవయవదానం చేసి మరొకరికి ప్రాణం పోసి జీవించేలా చేయాలని డాక్టర్ యాకోబు అన్నారు. చీరాల పీపీపీ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ యార్లగడ్డ అన్నపూర్ణంబ కళాశాలలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవదానం గురించి వైద్యులు డాక్టర్ యాకోబు, డాక్టర్ జ్యోతి కిరణ్‌లు విద్యార్థినిలకు అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఎన్. జయశ్రీ, లెక్చరర్ అంకమ్మ, సీహెచ్. శేషుబాబు, యశోదాదేవి, వసంత పాల్గొన్నారు.

విద్యపై మక్కువ పెంపొందించాలి

వేటపాలెం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రాథమిక స్థాయిలోనే విద్యపై మక్కువ కలిగే ఆటపాటలతో విద్య బోధించాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో గల రోటరీ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీపై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ మాతృభాషా గురించి ముందుగా అలవాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు. పందిళ్లపల్లి, దేశాయిపేట సెక్టార్ల పరిధిలోని 47 అంగన్‌వాడీ కేంద్రాలకు మినరల్ వాటర్ క్యాన్‌లు రోటరీ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సుచిత్ర, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షుడు జీ సీతారాం, శివ రామకృష్ణ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష రోగులకు వరం

- రేపటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం
- రోగుల జాబితా సిద్ధం చేసిన అధికారులు

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రోగుల వరమని స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షాలినీ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్వర్ణ పీహెచ్‌సీ పరిధిలోని స్వర్ణ–2 సచివాలయం పరిధిలో నిర్వహించిన ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు. తమ సిబ్బంది గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్తారన్నారు. ఆ ఇంటి సభ్యుల ఆరోగ్య, అనారోగ్య వివరాలను నమోదు చేయడం, మొదటి దశలో బీపీ, షుగర్ పరీక్షలు, తరువాత వారికి అవసరమైన పరీక్షలు చేస్తారన్నారు. మెడికల్ క్యాంపుల ద్వారా ఇద్దరు ప్రత్యేక వైద్యులు, మరో ఇద్దరు డాక్టర్ల పర్యవేక్షణలో క్యాంపులు పటిష్టంగా నిర్వహిస్తామన్నారు. వీటి వలన ప్రతి ఒక్కరికీ అవసరమైన వైద్య వారి ఇంటి వద్దకే వస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌వీ మాధురీ సిఫోరా, హెచ్‌ఈఓ వెంకటేశ్వరరావు, సౌజన్య, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష..

చీరాల టౌన్: అందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించడంతో పాటుగా వైద్య సిబ్బంది ఇంటింటా సందర్శనను ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జగనన్న ఆరోగ్య సురక్ష' మండలంలో విజయవంతం చేయాలని ఎంపీడీవో నేతాజీ సూచించారు. శనివారం నుంచి అక్టోబర్ 28 వరకు మండలంలోని గ్రామ పంచాయతీల్లోని సచివాలయాల వారీగా నిర్వహించే జగనన్న సురక్ష పథకం షెడ్యూల్‌ను శుక్రవారం ఎంపీడీవో విడుదల చేశారు. శనివారం ఉదయం మండలంలోని దేవినూతల గ్రామ పంచాయతీలోని సచివాలయంలో జగనన్న సురక్ష పథకాన్ని నియోకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ప్రారంభిస్తారన్నారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయితీలు, సచివాలయాల సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు అందరూ పాల్గొనాలన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

మేదరమెట్ల: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కొరిశపాడు మండలంలోని 12 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల పరిధిలో ఈనెల 30వ తేదీ నుంచి నిర్వహిస్తారని ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. 30న పమిడిపాడు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో అక్టోబర్ 3న కనగాలవారిపాలెం పాఠశాలలో 4న రావినూతల ఎంపీపీ స్కూల్, 5న రావినూతల పూర్ణ కళానిలయంలో 6వ తేదీ దైవాలరావూరు జెడ్పీహెచ్ఎస్‌లో, 7న తమ్మవరం ఎంపీయూపీ స్కూల్‌లో 9న తిమ్మనపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్ ఆవరణలో 10న కొరిశపాడు అంగన్‌వాడీ కేంద్రం (వాటర్ ట్యాంక్ సమీపంలోని) 11,12 తేదీల్లో ఎంపీపీ స్కూల్ మేదరమెట్లలో 13న పీ.గుడిపాడు ఎంపీయూపీ స్కూల్, 16న బొడ్డువానిపాలెం ఎంపీయూపీ స్కూల్‌లో జగన్న ఆరోగ్యరక్ష కార్యక్రమాలు ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే తలమానికం

చీరాల: ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో నిశబ్ద విప్లవంలా జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే తలమానికంగా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్యపరీక్షలు ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి ఉచితంగా వైద్యం అందించడంతో పాటు సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, వేటపాలెం మండలం అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జులు కోలా శివ, దాసరి రామకృష్ణ, చీరాల మండల అధ్యక్షులు బుర్ల సాంబశివరావు, వేటపాలెం మండల అధ్యక్షులు లేళ్ల శ్రీధర్, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.


స్వర్ణ–2 సచివాలయంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న డాక్టర్, వైద్యసిబ్బంది


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- గడప గడపలో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమంతో పాటు, సంక్షేమ క్యాలెండర్‌ను షెడ్యూల్డ్ ప్రకారం అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ముక్తేశ్వరం సచివాలయ పరిధిలోని రామాంజనేయపురం, బూసావారిపాలెం గ్రామాలో ప్రజల సమస్యలు తెలుసుకుని ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, సచివాలయ వలంటీర్లు, సిబ్బంది పనితీరును ప్రజల నుంచి తెలుసుకున్నారు. పట్టణాల్లో అందే పౌరసేవలను గ్రామాలోనే అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రపంచ దేశాలోనే నెంబర్‌వన్ సీఎంగా గుర్తింపు పొందరన్నారు. చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజా సంక్షేమం కోసం పరితపించే జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని చైతన్య చెప్పారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, స్థానిక నేతలు ఎం వెంకటేశ్వర్లు, కె. శంకర్‌రెడ్డి, ఏ. శ్రీనివాసరావు, పీ. వెంకటేశ్వర్లు, పి. చిరంజీవి, ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ, చింతల శ్రీనివాసరావు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, సెక్రటరీ షేక్ బాజి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


వృద్ధురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న చైతన్య

జగనన్న భూ సురక్ష పత్రాలు పంపిణీ

జే.పంగులూరు: మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడు గ్రామం సచివాలయంలో శుక్రవారం జగనన్న భూ సురక్ష పత్రాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనికపాటి కళ్యాణి, ఎంపీటీసీ సభ్యురాలు నవమాల సింధూర అజిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో లబ్ధిదారు రైతులకు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైఎస్సార్ సీపీ మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు మట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరావు, నాయకులు పెంట్యాల సుబ్బారావు, కోయి కాజా రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


రైతులకు పట్టాలు అందజేస్తున్న వెంకట సుబ్బారావు

వైభవంగా వినాయకుడి నిమజ్జనాలు


మార్టూరులో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

బల్లికురవ: 11 రోజులపాటు అర్చనలు, అభిషేకాలు, రాత్రులు భజనలతో హోరెత్తించిన భక్తులు బొజ్జ గణపయ్యలకు శుక్రవారం వెళ్లి రావయ్యా అంటూ వీడ్కోలు పలికారు. మండలంలోని పెదఅంబడిపూడి గ్రామాలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని కొణిదెన గ్రామంలో మహాలక్ష్మమ్మ చెట్టువద్ద ఏర్పాటు చేసిన గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించిన గ్రామోత్సవం చేపట్టారు. మేళతాళాలు, వాయిద్యాలు, పాటకచ్చేరిలతో నిమజ్జనాలు చేశారు.

మార్టూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం మార్టూరులో భారీ వినాయక విగ్రహాన్ని ఘనంగా నిమజ్జనానికి తరలించారు. స్థానిక బలరాం కాలనీలోని రుక్మాబాయి సమేత పాండురంగ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతికి భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి గ్రామంలోని వీధుల వెంట ఊరేగింపు నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులు నిమజ్జనానికి తరలించారు.

చీరాల టౌన్: వాడరేవులోని సముద్రంలో నిమజ్జనం చేస్తుండగా తీరంలో నిమజ్జనాల సందడి నెలకొంది. వాడరేవులో నిమజ్జనాల సందడి నేదథ్యంలో పోలీసులు, గజ ఈతగాళ్లతో బందోబస్తు నిర్వహిస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు.


కొణిదెనలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు


వాడరేవు తీరంలో గణపయ్యను నిమజ్జనం చేస్తున్న భక్తులు

టీటీడీ ఆధ్యాత్మిక ప్రవచన ప్రచారం

కారంచేడు: టీటీడీ వారి ఆధ్యాత్మిక ప్రవచన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార రథం శుక్రవారం కారంచేడు, పర్చూరు మండలాల్లో పర్యటించింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో ఈ ప్రచార రథం అన్ని ప్రాంతాల్లో పర్యటించేలా ఏర్పాట్లు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రచారంలో భాగంగా శివస్వామి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి వారి రథం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామ పర్యటనలు చేశారు. కార్యక్రమంలో మామిడిపాక హరిప్రసాద్, శీరాం వెంకటసుబ్బారావు, ఊటుకూరి నిర్మాలాదేవి, కొత్తూరు సుబ్బారావు, కొమ్మాలపాటి శ్రీనివాసరావు, కే వెంకటేశ్వర్లు, అనంత వినయ్, బాపనపల్లి అవినాష్, ఊటుకూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.


టీటీడీ ఆధ్యాత్మిక ప్రచార వాహనంతో స్థానికులు, ప్రచార కర్తలు

పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి

అద్దంకి రూరల్: మండలంలోని ధేనువుకొండలోని నాలుగు పోలింగ్ కేంద్రాలోని ఓటర్లు కొంగపాడు, వేలమూరిపాడు పునరావాస కాలనీల్లో నివాసం ఉంటున్నారు. వారికోసం కొత్తగా రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆ గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణచైతన్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి ఆదిరెడ్డి పునరావాస కేంద్రాల్లో అదనంగా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పినట్లు చైతన్య దృష్టికితెచ్చారు. కార్యక్రమంలో మాదాల శ్రీకాంత్, గోగతోటి సురేంద్ర, గిరి పాల్గొన్నారు.


కృష్ణచైతన్యకు వినతి పత్రం ఇస్తున్న పునరావాస కాలనీ వాసులు

ఘనంగా నా మట్టి–నా దేశం కార్యక్రమం


అద్దంకిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


బొబ్బేపల్లిలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అద్దంకి: కేంద్ర, ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలలో నా మట్టి–నాభూమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుంకర శ్రీదేవి, పీడీ కృష్ణారావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మన భూమి మనకు ఔషధ మొక్కలను ఇచ్చిందని చెప్పారు. వాటి గురించి తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవనాన్ని గడుపుతూ మన దేశాన్ని ప్రకృతిని కాపాడాలని చెప్పారు. ఇదే విధంగా మండలంలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు వివిధ పాఠశాలల్లో నిర్వహించారు.

మార్టూరు: బొబ్బేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాదేశం నామట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము సేకరించిన మట్టిని అమృత కలశంలో ఉంచి జాతీయ జెండాలు చేతబూని నాయకుల పోటోలతో దేశభక్తి గీతాలను ఆలపిస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించి పంచ, ప్రాణ, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం వలేటి నాగేశ్వరావు, ఉపాధ్యాయులు తిరుమలేశ్వరావు, వనిత, వెంకట్రావు, నారాయణ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ


బీమా నగదు అందిస్తున్న నాగజ్యోతి

చీరాల అర్బన్: పట్టణంలోని 25వ వార్డుకు చెందిన యడవల్లి వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సార్ బీమా కింద నామిని యడవల్లి ఆంటోనికి రూ.10 వేల నగదును శుక్రవారం మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యురాలు కోడూరి నాగజ్యోతి అందించారు. కార్యక్రమంలో వార్డు కన్వీనర్ కోడూరి ప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ జల్లి శ్రీనివాస్, బత్తుల మునిస్వామి, పాలపర్తి నాగేశ్వరమ్మ, వెల్ఫేర్ సెక్రటరీ బాల శంకరరావు, వలంటీర్ వినోద్‌లు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ రక్షణ

చీరాల అర్బన్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం బి.సాల్మన్‌రాజు అన్నారు. శుక్రవారం పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు పెంపకం వలన కలిగే ప్రయోజనాలు, పర్యావరణానికి ఏ విధమైన ఉపయోగాలు కలుగుతాయో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో–ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, ట్రీ ఫౌండేషన్ ప్రతినిధి శవనం చంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు

కారంచేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై సోషల్ మీడియా (ట్విట్టర్) వేదికగా ఒక వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పోలీస్ ఇంటెలిజెన్స్ సమాచారంతో బాపట్ల జిల్లా కారంచేడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి కారంచేడు ప్రాంతానికి చెందినవాడని, హైదరాబాద్‌లో ఉంటున్నాడని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని పోలీసులు చెప్పారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో జట్ల ఎంపిక పూర్తి


అండర్ -17 ఉమ్మడి జిల్లా బాలికల జట్టు


అండర్ -17 బాలుర జట్టు


అండర్ -19 బాలుర జట్టు


జూనియర్ బాలుర జట్టు

జే.పంగులూరు: మండల పరిధిలోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో జట్ల ఎంపిక నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీల్లో అండర్ –17, అండర్–14, అండర్–19 విభాగాల్లో జిల్లా నలుమూల నుంచి 400 మంది పైగా విద్యార్థులు సెలక్షన్‌లో పాల్గొన్నారు. అండర్–17 క్రీడాకారులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కే వనజ, రాష్ట్ర కార్యదర్శి మేకల సీతా రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి కాశీవిశ్వనాథరెడ్డి, ట్రెజరర్ కే హనుమంతురావు, పీడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముందుగా నిర్వహించిన సమావేశంలో అతిథులుగా వచ్చిన వైఎస్సార్ సీపీ మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ 3 దశాబ్దాల పైగా ఖోఖో క్రీడలకు పంగులూరు పెట్టింది పేరు అన్నారు. ఈ గ్రామంలో ఆడిన ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని తమ సత్తా చాటారన్నారు. జగనన్న ప్రభుత్వం క్రీడాకారులకు అందిస్తున్న ఫలాలు సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు పొందాలని కోరారు. వచ్చిన క్రీడాకారులకు భోజన సదుపాయాలు గ్రామ పెద్దలు, ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ వారు సమకూర్చినట్లు సీతారామిరెడ్డి తెలిపారు. ఎంపిక చేసిన అండర్–18 జట్టు చిత్తూరులో 20 నుంచి 22 వరకు అక్టోబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. అండర్–19 విభాగంలో బాలుర ఖోఖో జట్టు ఎంపికను జూనియర్ కళాశాల స్కూల్ గేమ్స్ సెక్రటరీ బీ ఆదినారాయణ, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతా రామిరెడ్డి ఎంపిక చేశారు. అండర్–18 విభాగంలో బాలుర జట్టును ప్రకాశం జిల్లా ఖోఖో కార్యదర్శి బీ కాశీవిశ్వనాథరెడ్డి, ట్రెజరర్ కే హనుమంతురావు, బీ శ్రీనివాసరెడ్డి, ఎంపిక చేశారు.

రాతి మండప నిర్మాణానికి భూమి పూజ

అద్దంకి: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో పాత రాతి ముఖ మండపం స్థానంలోనే నూతనంగా రాతి మండపాన్ని నిర్మించేందుకు ఆలయ అర్చకులు శుక్రవారం భూమి చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కార్య నిర్వాహణాధికారి సుభద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. పాత మండపాన్ని ఇదివరకూ తొలగించారు. మరలా వచ్చే తిరుణాళ్ల నాటికి నూతన రాతి మండపాన్ని నిర్మించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

అద్దంకి రూరల్: పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి అద్దంకి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏవీ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈసీఈ, డీసీహెచ్ఈ కోర్సులకు అక్టోబర 3వ తేదిన ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పూర్తిచేసిన దరఖాస్తుతో పాటు పదో తరగతి మార్కుల లిస్టు, టీసీ, స్టడీ సర్టిఫికెట్, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు. పూర్తి వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలన్నారు.

ఆర్థిక నిర్వహణపై శిక్షణ

మేదరమెట్ల: కొరిశపాడు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వీవోలకు గ్రామ సంఘం అసిస్టెంట్లకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం అనూరాధ మాట్లాడుతూ మండల సమాఖ్యలు గ్రామ సంఘాలతో ప్రతి గ్రూప్ నుంచి వీవోకు రూ.200, రెన్యూవల్ సభ్యత్వం రూ.100 చెల్లించే విధంగా తీర్మానం చేయించాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఎల్‌సీ కే.విజయభాస్కర్, సీసీలు పాల్గొన్నారు.